56 రకాల
మిఠాయిలతో నైవేద్యం



బోడుప్పల్: పెంటా రెడ్డి కాలనీలోని శ్రీమాతా నిమిషాం బదేవి అమ్మవారికి శ్రావణ మాసం 4వ శుక్రవారం పురస్కరించుకుని 56 రకాల మిఠాయిలతో నైవేద్యం సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకుడు చంద్రశేఖర్ శర్మ మాట్లాడుతూ సకల జీవరాశికి అన్నం ప్రసాదించే అమ్మగా, ధ్యానిస్తే ధనాభివృద్ధిని, స్మరిస్తే ఐశ్వర్య సిద్ధిని కల్పించే తల్లిగా నిమిషాం బదేవి పూజలు అందుకుంటున్నారని అన్నారు. వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేద మహిళలకు చీరల పంపిణీ



మల్లాపూర్: స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 75 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రేటర్ బీఆర్ఎస్ నేత సాయిజెన్ శేఖర్, అసోసియేషన్ అధ్యక్షుడు గ్రేస్, ప్రధాన కార్యదర్శి గంగారపు సత్యపాల్, కోశాధికారి లాజరస్, సలహాదారులు శాంసన్, మేరీ, గీతా తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ కమిషనర్‌గా శైలజ



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న శైలజ

బోడుప్పల్: బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ శైలజ శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా ఉత్తమ కమిషనర్ అవార్డు అందుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల అమల్లో ఉత్తమ సేవలు, నిబద్ధతకుగాను ఈ అవార్డును అందజేశారు. ఉత్తమ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా బి.నారాయణరెడ్డి, ఉత్తమ వార్డు ఆఫీసర్‌గా సరిత కలెక్టర్ చేతుల మీదగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. ఈ అవార్డు రావడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని శైలజ అన్నారు. ప్రజల సహకారంతో సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని చెప్పారు.

భవానీ కాలనీ
నూతన కార్యవర్గం ఎన్నిక



బోడుప్పల్: భవానీ కాలనీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పోగుల వెంకట్‌రెడ్డి, అధ్యక్షులుగా మాదిరెడ్డి కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పెద్ది దేవేందర్‌రెడ్డి, కోశాధికారిగా పాదూరు మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కీసర దామోదర్ రెడ్డి, తానాజీ సాయిబాబా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొండల్‌రెడ్డి మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకుంటూ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఎప్పటి లాగా కాలనీ ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.

శైలజకు
ఉత్తమ వైద్యురాలి అవార్డు



అవార్డు అందుకుంటున్న డాక్టర్ శైలజ

అల్వాల్: అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆయుర్వేదిక్ డాక్టర్ జి.శైలజకు ఉత్తమ వైద్యురాలి అవార్డు లభించింది. ఈ మేరకు శుక్రవారం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవాల్లో కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా డాక్టర్ శైలజ అవార్డు అందుకున్నారు.

నేరాల అదుపునకు
సీసీ కెమెరాలు దోహదం

అల్వాల్: సీసీ కెమెరాల సహాయంతో నేరాలను అదుపు చేయవచ్చని కుషాయిగూడ ఏసీపీ వెంకట్‌రెడ్డి అన్నారు. నేరేడ్‌మెట్ డివిజన్ శివనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను కాలనీవాసులతో కలిసి ఏసీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీస్ ఆఫీసర్లతో సమానమని పేర్కొన్నారు. సీసీ కెమెరాల వల్ల నేరాలు తగ్గుముఖం పట్టాయని, కాలనీ ప్రశాంతంగా ఉంటోందన్నారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ సందీప్‌కుమార్, ఎస్ఐలు చంద్రశేఖర్, పరమయ్య, కాలనీ అధ్యక్షుడు అంజయ్య, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

త్రివర్ణ శోభితం.!

- ఘనంగా భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- వాడవాడలా జాతీయ జెండాను ఎగురవేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు

మల్కాజ్‌గిరి / ఉప్పల్ జోన్ వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఎక్కడ చూసినా మువ్వెన్నెల జెండా రెపరెపలే. పాఠశాలల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి జెండా వందనం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు త్రివర్ణ తోరణాలతో కళకళలాడాయి. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించిన సమరయోధులు, అమరులకు ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వక్తలు కోరారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

– మల్కాజ్‌గిరి / ఉప్పల్ జోన్ బృందం



కాప్రా ఎల్లారెడ్డి అనురాగ్ స్కూల్‌లో..



ఓల్డ్ సఫిల్‌గూడలో జాతీయ జెండా ఎగురవేస్తున్న కార్పొరేటర్ సునీతశేఖర్‌యాదవ్



వినాయక్‌నగర్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న బీజేపీ డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్



కాప్రా ఎమ్మార్వో ఆఫీస్‌లో...



బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ స్కూల్లో...



ఉప్పల్ శాంతినగర్ రాక్‌హుడ్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవాల్లో విద్యార్థులు



జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రత్యేక అధికారి సత్యనారాయణ



బీరప్పగడ్డలో శ్రీగాయత్రి పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవాల్లో చిన్నారులు



ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు, డీసీ రాజు



కాప్రా విజయ స్కూల్లో...



మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో డీసీ జకియా సుల్తానా



మచ్చ బొల్లారంలో స్వాతంత్ర్య దినోత్సవాల్లో ఎంపీ ఈటల రాజేందర్



శివసాయిరెడ్డి నగర్ గేట్‌లో 20 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పోచయ్య ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం



రామాంజనేయనగర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్



ఉప్పల్ రింగ్ రోడ్డులో ఏసీపీ చక్రపాణి, ఇన్‌స్పెక్టర్స్ భాస్కర్, రామలింగారెడ్డి, బబుల్జ్ స్కూల్ చిన్నారులు



బ్యాంక్ కాలనీలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు



కమలానగర్ సీపీఎం కార్యాలయంలో..



రామంతాపూర్ వార్డు కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి



రామంతాపూర్ నేతాజీనగర్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న

బోడుప్పల్‌లో పాల్గొన్న కమిషనర్ శైలజ, మాజీ మేయర్ అజయ్‌యాదవ్



స్వాతంత్ర్య దినోత్సవాల్లో ఆర్టీసీ కాలనీ ఫేస్ 2 కాలనీవాసులు



టీఎస్ఐఐసీ కాలనీలో స్వాతంత్ర్య వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్



సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు



కాప్రా గాంధీనగర్‌లో..



మల్కాజిగిరి ట్రాఫిక్ పీఎస్‌లో సీఐ నర్సింహ...



స్వామి వివేకానంద నగర్ కాలనీలో ఫేజ్-3లో మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి



నాచారంలో జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్



జెండా వందనం చేస్తున్న పాఠశాల చైర్మన్ నవనీతారావు



కమలానగర్ సెంట్ జోసెఫ్ హైస్కూల్లో..



కేబుల్ చౌరస్తాలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కాలనీవాసులు

రక్తదానం ప్రాణం దానంతో సమానం



రక్తదానం చేస్తున్న యువకులు

ఉప్పల్: రియల్ విజన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్, రియర్ ఫౌండేషన్ సంయుక్తాధ్వర్యంలో శుక్రవారం సంస్థ కార్యాలయంలో లయన్స్ క్లబ్ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ క్యాంపులో దాదాపుగా 200 మందికిపైగా తమ రక్తాన్ని దానం చేసినట్లు నిర్వాహకులు అన్నారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్స్ బాలాజీ, సతీష్ మాట్లాడుతూ రక్తహీనతతో అనేకమంది మృత్యువాత పడుతున్నారని, ఈ పరిస్థితిని నివారించేందుకు ప్రతి ఏడాది రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటు ఫౌండేషన్ ద్వారా అనాథ, మూగ, చెవిటి విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గౌరిపతి రావు, ఎల్లా కృష్ణ తదితరులు ఉన్నారు.

క్రీడల్లో రాణించేవారికి ప్రోత్సాహకాలు



ట్రోఫీని అందజేస్తున్న కమిషనర్ శైలజ

బోడుప్పల్: క్రీడల్లో రాణించేవారికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని బోడుప్పల్ కమిషనర్ శైలజ అన్నారు. వంద రోజుల కార్యాచరణ అమలులో భాగంగా పీర్జాదిగూడలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో బోడుప్పల్ నగర పాలక సంస్థ టీమ్ విజేతగా నిలిచింది. ఈ టీంకు కమిషనర్ చేతుల మీదుగా ట్రోఫీని అందజేశారు. కార్యక్రమంలో మాజీ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ కొత్త ప్రవంతి కిశోర్ గౌడ్, మహిళ అధ్యక్షురాలు సమతా యాదవ్, నాయకులు పులకండ్ల జంగారెడ్డి పాల్గొన్నారు.

న్యూ శ్రీనివాస్‌నగర్ కాలనీ కార్యవర్గం ఎన్నిక

కాప్రా: కాప్రా జమ్మిగడ్డలో ఉన్న న్యూ శ్రీనివాస్‌నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. న్యూ శ్రీనివాస్‌నగర్ కాలనీ అధ్యక్షుడిగా సుబేదార్ సయ్యద్ రహతుల్లా, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కోశాధికారి హుస్సేన్ జానీ షేక్, ఉపాధ్యక్షులుగా విజేందర్ పటేల్, విజయలక్ష్మీ, సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా శేఖర్, సలహాదారులుగా నరసింహా, తారకేశ్వరరావు, ఆనందరావు, పాండు ఎన్నికయ్యారు.

కార్యవర్గం ఎన్నిక

గౌతంనగర్: గౌతంనగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం కమ్యూనిటీ హాలులో సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కిరణ్ పట్నాయక్, ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్‌రావు, కోశాధికారిగా కుమారస్వామిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కిరణ్ పట్నాయక్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధితో పాటు మౌలిక వసతుల కల్పనకు సమిష్టిగా కృషి చేయాలని కోరారు.

వెయ్యి పదహారు
పసుపు కొమ్ములతో అర్చన



అల్వాల్: అల్వాల్ ఐస్ ఫ్యాక్టరీ రోడ్డులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సమేత నగరేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి వెయ్యి పదహారు పసుపు కొమ్ములతో అర్చన చేశారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి కుంకుమార్చన, లలితా సహస్ర పారాయణం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వీరజవాన్ కుటుంబానికి మెడల్స్ అందజేత



రవిప్రసాద్ కుటుంబ సభ్యులకు మెడల్స్ అందజేస్తున్న ఆర్మీ అధికారులు

మల్లాపూర్: కార్గిల్ యుద్ధంలో పోరాడి వీరమరణం పొందిన జవాన్ పీవీఎస్ రవిప్రసాద్ కుటుంబానికి ఆర్మీ అధికారులు మెడల్స్ అందజేశారు. 79 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రవిప్రసాద్ త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఆయన కుటుంబానికి మేమున్నాంటూ కేంద్ర ప్రభుత్వం భరోసా ఇచ్చింది. 1965 ఆగస్టు 15న జన్మించిన పీవీఎస్ రవిప్రసాద్ 1985 జనవరి 18న భారత వైమానిక దళంలో చేరారు. విధి నిర్వహణంలో భాగంగా ఢిల్లీ, బెంగళూరు, అస్సాం, జమ్మూ, ఉత్తరప్రదేశ్‌లో పనిచేసిన రవిప్రసాద్ ఎయిర్‌ఫోర్స్ ఫ్లయింగ్ స్క్వాడ్రన్‌గా విధులు నిర్వహించాడు. 1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో ఆయన వీరమరణం పొందాడు.

గణేశ్ ఉత్సవ సమితి కన్వీనర్‌గా చల్లా ప్రభాకర్



కుషాయిగూడ: భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఉప్పల్ నియోజకవర్గం కన్వీనర్‌గా చర్లపల్లి డివిజన్‌కు చెందిన బీజేపీ డివిజన్ పార్టీ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు మల్కాజిగిరి పార్లమెంట్ ఉత్సవ సమితి ఇన్‌చార్జీ బుచ్చిరెడ్డి ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గణేశ్ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరిగేలా చూస్తానన్నారు. మండప నిర్వాహకులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. తన నియామకానికి సహకరించిన భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు, బీజేపీ నాయకులు ఆయనను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

యువతి అదృశ్యం



అదృశ్యమైన మల్లీశ్వరి (ఫైల్)

కుషాయిగూడ: ఓ యువతి అదృశ్యమైన సంఘటన శుక్రవారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కుషాయిగూడకు చెందిన ఎస్.సునీత కూతురు మల్లీశ్వరికి (19) వివాహం నిశ్చయమైంది. కుటుంబసభ్యులంతా పెళ్లి పనుల్లో నిమగ్నమై ఉండగా ఇంట్లో ఎవరికీ చెప్పకుండా యువతి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆమె ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేక పోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు.